# పొగాకు వినియోగంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన.
# నివారణ కోసం ప్రతిజ్ఞ.

జన్నారం మే 27 ఇంద్రప్రభ. జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తపలాపూర్ గ్రామంలో పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరం అని పొగాకు ఉత్పత్తులు గుట్కా, సిగరెట్ ,ఖైని, బీడీ, ఏ రూపంలో తీసుకున్న నోటి క్యాన్సర్ ,ఊపిరితిత్తుల క్యాన్సర్, టిబి మొదలగు వ్యాధులకు గురి అవుతారని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, మాధవి గ్రామ సర్పంచ్ కవిత ఉప సర్పంచ్ మామిడి రాజన్న కార్యదర్శి రమేష్ ఆశా కార్యకర్తలు లలిత ,విజయ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఈదురుగాలుల దాటికి
## కోళ్ల ఫారల షెడ్ల పైకప్పులు ఎగిరిపోవడంతో
## పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టం





ఇంద్రప్రభ న్యూస్ మే 27 జగిత్యాల జిల్లా మేడిపల్లి ఉమ్మడి భీమారం మండల లింగంపేట మరియు కొండాపూర్ గ్రామలలో నిన్న కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల్ల ప్రభావంతో స్థానిక లింగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కంచి శంకర్ మరియు కొండాపూర్ గ్రామం దుంపల అశోక్ గారి కోళ్ల ఫారంలో పైకప్పు రేకులు గాలి, వానకు ఎగిరిపోవడంతో, అందులోని కొన్ని కోళ్లు మృత్యువాత పడటంతో పాటు రేకుల షెడ్డుకు తీవ్ర నష్టం జరిగింది, అలాగే రజక సంఘం వారు సంఘం కోసం వేసుకున్న పైకప్పు రేకులు మొత్తం గాలి వానకు లేచిపోవడంతో జరిగిన, కంచి శంకర్ గారిని రజక సంఘ సభ్యులు పరామర్శించి నష్టం వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం నష్టపోయినా వారిని అదుకోవాలని అధికారులకు తెలియజేశారు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ వైస్ ఒద్దినేని హరిచరణ్ రావు, ఈ కార్యక్రమంలో భీమారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తి రెడ్డి, కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, గ్రామ సర్పంచ్ హరీష్, మాజీ ఎంపీటీసీ అర్జున్, మన్నే గూడం మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ హరీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాయబోస్ ,జలపతి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని
## పరిశీలించిన ఎమ్మెల్యే



గంగాధర, మే 27 (ఇంద్ర ప్రభ ) : చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో నష్టపోయిన గ్రామాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అర్ధరాత్రి వరకు విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగాధర, లక్ష్మీదేవిపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో నీటమునిగిన ధాన్యపు కల్లాలు మరియు పంట నష్టాలను స్వయంగా పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి ఆధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, నాయకులు పెంచాలా చందు, పడాల రాజన్న, రైతులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లో
## చేరికల జోరు

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని సోనాల మండల కేంద్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు సదానందంతో పాటు పలువురు అనుచరులు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలోబుధవారం రోజు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమ స్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడతామనిస్పష్టం చేశారు.ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులనుప్రభుత్వం వెంటనేపరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.టీఆర్ఎస్ పార్టీచేపడుతున్నకార్యక్రమాలు, ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.సొనాల మండలంలోని పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలోనాయకులు, యువకులు త్వరలో తెలంగాణరక్షణసేన(టీఆర్ఎస్ )పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదానందం,సచిన్,వెంకటి,రామయ్య, సాయిరెడ్డి, ఎరేకారే వినీత్, సలీమ్,షేక్ సాదిక్,యూసుఫ్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



ఇంద్ర ప్రభ రాయికల్ మే27రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ఇంద్రాల ఎలీషా లింగన్న నూతన ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ రాయికల్ మండల పట్టణ గ్రామ ప్రజలు అధికారులు నాయకులు ఉన్నారు..

## భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ
## రాష్ట్ర కార్యదర్శిగా గర్రెపల్లి సత్యనారాయణ



(ఇంద్రప్రభ)మంథని, మే 27 : భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గర్రెపల్లి సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గర్రెపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మరింత బాధ్యత పెంచిందని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశ్విని కుమార్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షుడు రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు దిలీప్ కుమార్ శర్మ, అడ్వైజరి కమిటీ సభ్యులు చిన్మయ చారి అభినందనలు తెలిపారు.

## రోడ్డుపై రైతుల ధర్నా...




చందుర్తి, మే 27, ఇంద్రప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని మల్యాల గ్రామంలో వరి కొనుగోళ్ల విషయంలో గత రాత్రి జరిగిన వర్షం కురవడం వల్ల వడ్లల్లోకి నీరు చేరడం వల్ల వడ్లు తడిసిపోయినాయి అందువలన రైతులు తీవ్ర నిరసన చేసి రోడ్డుపై ధర్నా నిర్వహించారుతెలియజేశారు. గ్రామస్తులు తెలియజేస్తూ రైతుల వడ్లు కొనుగోలు చేస్తలేరు అని ఎక్కడికక్కడ వడ్ల కుప్పలు అక్కడే ఉన్నాయి లారీలు వస్తలేవు లారీలలో పంపించిన వడ్లను రైస్ మిల్లు యజమానులు మిల్లులలో దించుకుంటలేరని రైతులు వాపోయారు.స్థానిక ఎమ్మార్వో భూపతి,మరియు చందుర్తి స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్,ఏపీఎం ఐకెపి వాళ్లు కలిసి సమస్యను పరిష్కరిస్తామని పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు

## ధనలక్ష్మి మండల సమైక్య సర్వసభ్య సమావేశం







ఇంద్ర ప్రభ రాయికల్ మే27 రాయికల్ మండలం లోని సెర్ప్ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక ధనలక్ష్మి మండల సమైక్య సర్వసభ్య సమావేశం నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సంఘ భవన నిర్మాణాలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమములు, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, మండల సమైక్య కు ఆర్టీసీ బస్సు కేటాయింపు, బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఆదాయ అభివృద్ధి కార్యక్రమములు,ఎంటర్ ప్రైజెస్, రికవరీ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, స్నేహ సంఘాలు, వృద్ధ మహిళా సంఘాలు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు పై చర్చించడం జరిగింది. ఈ సంవత్సరం అక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి ఎమ్మార్వో నాగార్జున ఏపియం నరహరి సీసీలు లావణ్య, గంగారం, మండల సమైక్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మండల సమైక్యకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అధ్యక్షురాళ్ళు హాజరయ్యారు

## మామిడి రైతుకు అండగా
## జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత



ఇంద్ర ప్రభ రాయికల్ మే27 రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన లావుడ్య సురేష్ అనే రైతు మామిడి తోట ప్రమాదవశాత్తు ధగ్నం అయి పూర్తిగా కాలిపోగా ఈ రోజు మామిడి తోటను పరిశిలించిన జగిత్యాల తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు. అక్కడే ఉన్న రైతును ఒదార్చి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , మాజీ సర్పంచ్ లావుడ్య నందునాయక్ , నాయకులు మారంపెల్లి సాయికుమార్, అంగోత్ తిరుపతి , వాసాల రాంప్రసాద్ మరియు ధర్మాజీపేట బి.ఆర్. యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం.
## రైతులు అధైర్యపడొద్దన్న ఎమ్మెల్యే.
## కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన బొజ్జు పటేల్



జన్నారం మే 27 ఇంద్రప్రభ మంగళవారం రోజు భారీ ఈదురుగాలతో కురిసిన వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం తరఫున కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు మంగళవారం కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని రైతు వేదికలో గల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే, బొజ్జు పటేల్ ఉన్నతాధికారులతో మాట్లాడారు బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు అనంతరం భారీ ఈదురు గాలులకు ధ్వంసమైన రోడ్లను చెట్లను పరిశీలించారు అలాగే మండల కేంద్రంలోని ఎస్.కె. గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించి, యజమాని బాషారత్‌ను పరామర్శించి దిగులు చెందవద్దన్నారు అనంతరంఅధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో చరవానిలో మాట్లాడారు రైతులు అధైర్యపడవద్దని అన్నారు తమది రైతు ప్రభుత్వమని ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏపీఓ లలిత కుమారి, అంజిత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసిహుల్ల, నందు నాయక్, మాణిక్యం, మోహన్ రెడ్డి,ఇసాక్,రాజేష్, ముత్యం సతీష్, ముత్యం రాజన్న, రియాజొద్దీన్, జక్కుభూమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి సర్వసభ్య సమావేశం




ఇంద్ర ప్రభ రాయికల్ మే27 రాయికల్ పట్టణ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో గల పలు సమస్యలపై చర్చించారు సమావేశం అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాలకు బానిసకాకు! జీవితాన్ని నాశనం చేసుకోకు!!
## నీ కుటుంబం కోసం ఈ దేశం కోసం మత్తును వీడి ముందుకు రా!
## జె జె ఎస్ పిలుపు...

కడెం ఇంద్రప్రభ 27/06/26. జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ ( జె జె ఎస్ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో యువత మత్తు పదార్థాల నివారణ పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కడెం ఎస్సై సాయికిరణ్ మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దొంగతనాలకు,నేరాలకు పాల్పడుతున్నారని వారి జీవితం జైలు పాలు అవుతుందని అలా కాకుండా డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని చుట్టుపక్కల ఎవరైనా కొనుగోలు చేసిన అమ్మకం చేసిన వారికి సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా జె జె ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొమురవెల్లి భూమేశ్ , మాట్లాడుతూ కుటుంబ భవిష్యత్తు దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని అలాంటి యువత డ్రగ్స్ / మత్తు పదార్థాలకు బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. నేడు డ్రగ్స్ రకరకాల రూపంలో సిటీ నుంచి గ్రామాల్లోకి వస్తుందని యువత వాటిని గమనించి దూరంగా ఉండాలని ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడితే మెదడు పనితీరు దెబ్బతింటుందని (ఆర్గాన్ సిస్టం) శరీర అవయవాలు ఫెయిల్ అవుతాయని వారన్నారు. 20 సంవత్సరాల లోపు యువత పెడు త్రోవ పట్టే వయస్సు అనితల్లిదండ్రులు వారి అలవాట్లను గమనిస్తుండాలని అదేవిధంగా వారితో ప్రేమతో ఉండాలని అన్నారు.అదేవిధంగా జె జె ఎస్ జిల్లా అధ్యక్షులు చీమల భీమేశ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజేశ్ కుమార్ చత్రపతి మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల నుండి బయటకు రావాలని వారి భవిష్యత్తు కోసం కృషి చేయాలని అదేవిధంగా స్పోర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె జె ఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బోయిని వెంకటరమణ ,ఉపాధ్యక్షులు ఎండి .గౌసోద్దీన్ ,మండల సభ్యులు జి రాజేందర్ కె. శివేంద్ర, పట్టణ ప్రముఖులు సామాజిక కార్యకర్తలు రమేశ్, మార్గదర్శి గాంగరం, జాడి నర్సయ్య ,రామి రెడ్డి ,భూషణం,రఫీక్,ఎం.డి.సయీద్ ,అర్షద్,అంజేయులు తదితరులు పాల్గొన్నారు.
ఇట్లు



